పత్రికాప్రకటన కాకినాడ, 14.5.2019

2019 మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షలలో 98.19 శాతం ఉత్తీర్ణతతో జిల్లాను రాష్ట్రంలో ప్రధమ స్థానంలో నిలిపినందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖాధికారులకు జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అభినందనలు తెలియజేశారు.

మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో 2019 పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులను జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యేడు మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో మొత్తం 68,324 మంది విద్యార్థులు హాజరు కాగా వీరిలో 67,088 మంది ఉత్తీర్ణత సాధించారని, తద్వారా 98.19 శాతం ఉత్తీర్ణతతో తుర్పూ గోదావరి జిల్లా రాష్ట్రంలో ప్రధమ స్థానంలో నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. ఇందులో బాలుర ఉత్తీర్ణత 98.18 శాతం కాగా, బాలికలు 98.18 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. గత సంవత్సరం ఉత్తీర్ణత 97.61 శాతం కాగా, ఈ యేడు అది 98.19 శాతానికి పెరిగిందన్నారు. అలాగే హాజరైన విద్యార్థులలో 5,456 మంది పదిపది జిపిఏ సాధించారని, ప్రతి వంద మందిలో 8 మంది ఈ ఘనత సాధించారన్నారు. పదిపది జిపిఏ సాధనలోను 7.99 శాతంతో తూర్పు గోదావరి జిల్లా రాష్ట్రంలో ప్రధమ స్థానంలో నిలిచిందన్నారు. ఈ ఘనతను జిల్లాకు అందించినందుకు విద్యార్థులను, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను, విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా మిఠాయిలు పంచి ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.అబ్రహాం, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ జి.నాగేశ్వరరావు, డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్స్ బోర్డ్ కార్యదర్శి యం.వెంకటరావు, కాకినాడ ఉప విద్యాశాఖా అధికారిణిని డి.సుభద్ర, అర్బన్ డిఐ విబిజె వాణీకుమారి, రూరల్ ఎల్ గణేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.